### మహాగౌరీ దేవిగా వనదుర్గమ్మ

**పాపన్నపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** భక్తుల కొంగుబంగారంగా విరా జిల్లుతున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పరిసారలు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో అలరాతుతోంది. ఉత్సవాల్లో భాగగా ఎనిమిదో రోజైన పూర్వాపాడ నక్షత్రాన్ని పురష్కరించుకుని సోమవారం ప్రధాన ఆలయంతో పాటు గోకుల్ షెడ్‌లోని ఉత్సవ విగ్రహాలను ఎరుపు రంగు పట్టు వస్త్రాలతో అమ్మవారిని మహాగౌరీ దేవిగా (శ్రీదుర్గా దేవిగా) అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కు బడులు చెల్లించుకున్నారు. భక్తులకు దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఇఓ సార శ్రీనివాస్‌లు ఆలయ సిబ్బందితో కలిసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**నేడు శ్రీ మమిషాసుర మర్ధిని దేవిగా...**

దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజైన మంగళవారం (నవమి)ని పురష్కరించుకుని అమ్మవారు మెరూన్ రంగు పట్టువస్త్రాలతో శ్రీ మహిషాసుర మర్ధినిదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

### సద్దుల బతుకమ్మ సంబరాల్లో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

దుబ్బాక మండల పరిధిలోని ప్రతీ గ్రామ గ్రామాన, పట్టణంలో వాడవాడల్లో ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక పట్టణంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ పండగలకు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ యాసబాషలకు గౌరవం దక్కిందన్నారు. సిఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ది చేందిదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, కమిషనర్ పాతురి గణేష్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

#### ప్రజావాణి దరఖాస్తులు పరిశీలించి

## ప్రజలక న్యాయం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అధికారులను ఆదేశం చారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరి ంచి మాట్లాడారు. ప్రజావాణి సమస్యలను సంబంధిత శాఖల అధికారులు అర్జీలను క్షణంగా పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్ అర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిసారించి అన్నింటికి పరిష్కార మార్గం చూపాలన్నారు. అర్జీదారుడు మల్లి తిరిగి అర్జీ పెట్టుకోకుండా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్వో చెన్నయ్య, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజ

**- సతీమణితో పూజలు చేసిన జిల్లా ఎస్పీ రమణకుమార్**



భార్యతో కలిసి ఆయుధ పూజలు చేస్తున్న ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** దసర ఉత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం సంగారెడ్డిలో జిల్లా ఎస్పీ రమణకుమార్ సతీ సమేతంగా ఆయుధ పూజలు నిర్వహించారు. సంగారెడ్డిలోని సాయుధ పోలీసు కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ఎస్పీ యం రమణకుమార్ తన అర్థాంగితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసులు సఫలీకృతులు కావాలని, జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎస్పీ రమణకుమార్ ప్రకటించారు. కార్యక్రమంలో డిఎస్‌పి రవీంద్రరెడ్డి, జనార్ధన్, ఆర్‌ఐలు కృష్ణ, డానియల్, రామదాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### శివ్వంపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**-హాజరైన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

**మెదక్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** శివ్వంపేటమండలంలో సోమవారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు, చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా స్వగ్రామంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితాలక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఏదుల్లాపూర్‌లో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, కేవీహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కీర్తన హనుమంతరావు, కొత్తపేటలో వైస్ ఎంపీపీ సాన్వీ రమాకాంత్‌రెడ్డి, కొంతాన్‌పల్లిలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, గుండ్లపల్లిలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచి కంజర్ల శ్రీనివాస్‌యాదవ్, గొమారంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డిలతో పాటు అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొని మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పహారా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సద్దుల బతుకమ్మ సందడి



బతుకమ్మను పేర్చుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, అక్టోబర్3 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సద్దుల బతుకమ్మ సంబరాల సందడి నెలకొంది. సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో వివిధ రంగుల పూలతో ఎత్తైన బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గౌరమ్మ, బతుకమ్మ ఆటపాటలతో క్యాంపు కార్యాలయం వద్ద సందడి తెలకొంది.

### దుబ్బాకలో సద్దుల బతుకమ్మ సందడి

**దుబ్బాక, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన బోప్పాపూర్‌లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు, సతీమణి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ప్రతి గ్రామ గ్రామాన వాడ వాడల్లో సోమవారం ఆడపడుచులు ఉత్సహంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బొడ్డమ్మ మొదలు కొని రోజుకో బతుకమ్మను చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండమిది బాలమణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతిలో మమేకమైన పండుగ బతుకమ్మ

**మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్**

**మెదక్ అర్బన్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు ప్రతీకగా ప్రకృతిలో మమేకమైన పండుగ బతుకమ్మ అని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా చివరిరోజైన సోమవారం కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంగిలి పూలను వెదజల్లుకునే అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలందరూ తీరొక్క పూలతో జరుపుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు. సెప్టెంబర్ 25 నుండి నేటి వరకు 9 రోజుల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపపప్పు బతుకమ్మ, నాన బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్న ముద్దల బతుకమ్మ, సద్దుల బతుకమ్మలను నిర్వహించామన్నారు. నేటితో ముగిసే ఈసద్దుల బతుకమ్మ చాలా విశిష్టమైన రోజు అని, పెద్ద బతుకమ్మను పేర్చి గౌరమ్మను పెట్టుకొని ఆడుతారని, 9రకాల నైవేద్యంగా సమర్పిస్తారని అన్నారు. వివిధ శాఖల నుండి మహిళా ఉద్యోగినులు బతుకమ్మలు తెచ్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బొడ్డెమ్మల చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వచ్చిన లంబాడీల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిరా, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ, జిల్లా పరిషద్ సీఈవో వెంకట శైలేష్, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీఈవో రమేష్ కుమార్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణమూర్తి, బతుకమ్మ సమన్వయాధికారి రాజిరెడ్డి, అడిషనల్ డీఆర్‌డీవో భీమయ్య, వివిధ శాఖల మహిళా ఉద్యోగినులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఆవరణలో సద్దుల బతుకమ్మ సంబరాల దృశ్యం



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న సిఐటియు నాయకులు

### కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్‌కు సిఐటియు నాయకుల వినతి**

**పటాన్‌చెరువు, అక్టోబరు 3, ప్రభాతవార్త:** టెంపుల్ ప్యాకేజి పరిశ్రమలో తొలగించిన కార్మికులకు వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాజయ్య ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ గత ఏడాది కాలంగా యాజమాన్యం కార్మికులను వేదిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అకారణంగా కార్మికులను తొలగించిన కర్మాగారంపై చర్యలు తీసుకోవడంతో పాటు కార్మికులను విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు తదితరులు ఉన్నారు.

### బతుకమ్మతల్లి విగ్రహావిష్కరణ



ఎర్రవల్లిలో బతుకమ్మతల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లు

**మర్కుక్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):** టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అధికారికంగా పండుగలునిర్వహించుకుంటున్నామని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లిలో ఏర్పాటుచేసిన బతుకమ్మతల్లి విగ్రహాన్ని వారు ఎంపిపి పాండు గౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, సర్పంచ్ భాగ్యబిక్షపతితో కలిసి ఆవిష్కరించారు. అలాగే 60 ఫీట్ల జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మతల్లి విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలను సన్మానించారు. అనంతరం అతిథులను సర్పంచ్ భాగ్యబిక్షపతి, ఎంపిటిసి ధనలక్ష్మీకృష్ణ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రవల్లి గ్రామం దేశానికే ఆదర్శం అని, ఇక్కడ ఏ కార్యక్రమం చేపట్టినా ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎర్రవల్లి గ్రామంలో ఉంటూ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టారని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలా మిగతా రాష్ట్రాలు అభివృద్ధి చెందేందుకు గానూ భారత రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు గుర్తుచేశారు. ఎర్రవల్లి నుండి ఏది తలపెట్టినా విజయవంతం అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డుసభ్యులు గీసు మల్లేశం, నవీన్, దాతలు కొమురయ్య, ప్రభాకర్‌రెడ్డి, మల్లేశం, ఆంజనేయులు, గ్రామస్తులు, కొండపాక టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, గజ్వేల్ కౌన్సిలర్ గుంటుకు శిరీషరాజు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, విడిసి నాయకులు కిష్టారెడ్డి, ఉపసర్పంచ్ కనకయ్య, యువకులు శ్రీశైలం, దాసు, బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### పుష్పాలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కుల, మతాలకు అతీతంగా మహిళలు అద్భుతంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు వద్ద నిర్వహించి సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో మంత్రి హరీష్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ కుటుంబ సమేతంగా పాల్గొనగా, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మహిళలు తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేస్తున్నారని తెలిపారు. విదేశాల్లోఉన్న మహిళలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకుంటున్నారని తెఉలిపారు. పుష్పాలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. పుష్పాలను గౌరవించే సంస్కృతి తెలంగాణలోనే ఉందన్నారు. సిఎం కెసిఆర్, ప్రజల అశీస్సులతో సిద్ధిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. బతుకమ్మ, దసరా పండుగలు అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కొండం కవిత సంపత్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం తన సతీమని శ్రీనితతో కలిసి కోమటిచెరువులో బోటింగ్ షీకారి చేశారు.

### తెలంగాణ ఉద్యమ సమయంలో షర్మిల ఎక్కడా ?

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడా లేని షర్మిల తెలంగాణకు వచ్చి పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు విమర్శించారు. సోమవారం చిన్నశంకరంపేటలో స్థానిక విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమ సమయంలో రాష్ట్రంలో ఉండి ఉంటే 500 మందికిపైగా ప్రాణాలను కాపాడే వారయ్యేవారని అప్పుడు లేని ప్రేమ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంపై ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఒక పూట మాత్రమే విద్యుత్ సరఫరా ఉండేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాగా 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఇస్తున్నారన్నారు. పాదయాత్రలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేస్తే మీ సోదరుడు జగన్‌కు ఎంతో ఉపయోగపడి ఉండేదని, మూడు రాజధానులను చేసి ముగ్గురు ముఖ్యమంత్రులు ఆంధ్ర రాష్ట్రాన్ని ఏలుతారా అని అన్నారు. దేవేందర్‌రెడ్డి విమర్శలు చేయడం సరికాదని, ఆదారాలతో నిరూపించే సత్తా ఉంటేనే మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, నాయకులు హెమ వెంకటేశ్, నగేష్, తాళ్ల రాజు, నరేష్, షరిఫ్, ఎదుల్‌మీయా, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ సిబ్బందికి కొత్తబట్టలు పంపిణీ...

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ కార్మికులకు, సిబ్బందికి చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ బట్టలు పంపిణీ చేశారు. సోమవారం నాడు తన సతీమణి సౌమ్యతో పాటు కూతుళ్ల రోషిణి, లహరిల చేతుల మీదుగా తన ఇంట్లో కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలోని 70 మంది కార్మికులు, మరియు సిబ్బందికి తన స్వంత ఖర్చులతో దసరా కానుకగా కొత్తబట్టలను అందించినట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

### అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**-బతుకమ్మ సంబరాలకు పువ్వులు కరువు**

**-ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ఘాటులు**

కౌడిపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం యొక్క సంస్కృతి, సంప్రదాయాలను నేడు యావత్తు ప్రపంచానికి చాటి చేప్పే బతుకమ్మ సంబరాలు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమ వారం నాడు సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాని అంటినాయి. సోమ వారం నాడు ఉదయమే యువత సమీప అటవీ ప్రాంతంలో గల తంగెడు, గునుక, చామంతి, బంతి, బెల్లం పూవ్వులు, తీరొక్క రంగు రంగు పూలను ఇండ్లలోకి తీసుకురావడానికి వెళ్లి వెతికిన ఫలితం లేదని తెలిసి, మార్కెట్‌ల్లో ఛామంతి, బంతి మల్లే పువ్వులను కొనుగోలు చేసి మరి సద్దుల బతుకమ్మలను తయారు చేశారు. మహిళలు నూతన వస్త్రాలను ధరించి ఎంతో సంతోషంగా సద్దుల బతుకమ్మలు, గౌరమ్మలను పేర్చి, ఇండ్లలోనే గౌరమ్మకు నైవేద్యం సమర్పించి, వారి వాకిల్లో ఇంటి మహిళలు బతుకమ్మ చుట్టు ఆడుతూ పాటలను పాడినారు. అనంతరం దప్పుచప్పుల నడుమ గ్రామ నడిబోడ్డు బతుకమ్మలన్నింటిని ఒకే చోట చేర్చి పెద్ద ఎత్తు బతుకమ్మ ఆటపాటలతో ఆడినారు. అనంతరం బతుకమ్మలను అక్కడి నుండి గ్రామ దేవతలైన పోచమ్మ, ఏల్లమ్మ ఆలయాల వద్ద బతుకమ్మలను ఉంచి ఆటపాటలు ఆడి గ్రామ పెద్ద చెరువు (మిని ట్యాంక్‌బండ్)లో నిమజ్జనానికి బతుకమ్మలతో మహిళలు పెద్ద ర్యాలీగా బయలు దేరినారు. అక్కడ గ్రామ పురోహితులు కోలచల సుమన్ శర్మలు స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి చేతుల మీదుగా గంగమ్మ తల్లికి కుంకుమార్చన, పువ్వులు చల్లి ప్రత్యేక పూజలను నిర్వహించిన తర్వాత సద్దుల బతుకమ్మ వద్ద పూజారి ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన ఎంపాల చెట్టుకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రత్యేక పూజలు జరిపించినారు. ఆ తర్వాత ముత్తైద మహిళలు ఎంపాల వృక్షంకు కుంకుమ, పసుసులతో పూజలు చేసి గంగమ్మ ఒడిలోకి సద్దుల బతుకమ్మలను నిమజ్జనం చేసే కార్యక్రమం అత్యాంత్య వైభవంగా కొనసాగింది. బతుకమ్మలను నిమజ్జనం చేసిన తర్వాత ముత్తైదువ మహిళలు బోట్టు పసుపులను ఇచ్చి పుచ్చుకొని, గౌరమ్మకు తెచ్చిన సద్దులను చెరువు గట్టుపైనే ఆరగించి ఇండ్లలోకి వెళ్లిపోయారు. ఈ యేడు కాల వైపరీత్యం మూలంగా ఎక్కడ కూడ గునక పూవ్వు, బంతి పువ్వు, తంగెడు పూవ్వులు దొరక పోయిన చింతించ కుండా మహిళలు పెద్ద ఎత్తున మండల వ్యాప ంగా బతుకమ్మలను పూవ్వులతో పేర్చి పండుగను జరుపుకోవడం విశేషం. బతుకమ్మ నిమజ్జన ఘాటుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి వీలుగా గ్రామ సర్పంచ్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి మాట్లాడుతు టిఆర్ఎస్ పార్టీ అవిర్భావం నుండి తెలంగాణ పండుగలకు మహార్థశ చేకూరిందని ఆయన అన్నారు. నియోజక వర్గ ప్రజలకు దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కౌడిపల్లి మిని ట్యాంక్ బండ్‌పై రాత్రి సమయంలో మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా స్థానిక సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి ప్రత్యేకంగా ఎల్‌ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. బతుకమ్మలు నిమజ్జనం చేసే వరకు సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ తోపాటు స్థానిక ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు చంద్రం క్రిష్ణాగౌడు, మండల కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ హైమద్, మహమ్మద్ నగర్ సోసైటీ వైస్ చైర్మెన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, రాజు, నర్సింలు, సంధ్య గ్యగల్ల స్వప్న మల్లేశ్, కారోబార్ యేల్లం, మట్ట నీరజ బుచ్చిరెడ్డి, పలువురు వ్యాపారస్థుల కుటుంబీకులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మల్లయిపల్లిలో లేగ దూడపై చిరుత దాడి

**-రాత్రి వేళలో అడవుల్లోకి ఎవరు వెళ్లద్దు**

**-దుబ్బాక డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నీలేందర్**

**దుబ్బాక, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** లేగ దూడపై చిరుత దాడిచేసిన సంఘటన దుబ్బాక పట్టణ పరిధిలోని మల్లయిపల్లి వార్డులో ఆదివారం రాత్రి జరిగింది. దుబ్బాక డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నీలేందర్ కథనం ప్రకారం... ఇదే వార్డుకు చెందిన బెల్ల నర్సయ్యకు రెండు ఆవులు మూడు లేగ దూడలు ఉన్నాయన్నారు. పశువులను పొలం వద్ద రోజు లాగే ఆదివారం కట్టెసి రాత్రి ఇంటికి వచ్చాడన్నారు. ఆదివారం ఉదయం పశువుల వద్దకువెళ్లి చూడగా ఒక లేగ దూడ కనిపించకపోవడంతో చుట్టు పక్కల వేతుకగా ఏదో జంతువు దాడి చేసి చంపుకు తిన్నట్లు ఉండాన్ని గమనించాడు. ఈ విషయాన్ని సంబధింత అధికారులకు సమాచారం అందించడంతో డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నీలేందర్, బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించగా చిరుత పులి ఆదివారం రాత్రివేళలలో లేగ దూడపై దాడి చేసి చంపి తిన్నట్లు గుర్తించారు. లేగ దూడ విలువ సూమారుగా రూ.25వేల వరకు ఉంటుందని అంచన వేసారు. రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నీలేందర్ మాట్లాడుతూ రాత్రి వేళలో అడవి ప్రాంతాలకు వెళ్ళదని, పశువులను అడవుల్లో ఉన్న వ్యవసాయ పోలాల వద్ద కట్టెయవద్దని ప్రజలను కోరారు.

## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**జనంతో కిటకిటలాడిన చెరువులు**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు అద్దంపట్టే సద్దుల బతుకమ్మ పండగను జిల్లాలోని అయా గ్రామాల్లో మహిళలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు సాగిన బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా సోమవారం సద్దుల బతుకమ్మను అంగరంగవైభంంగా జరుపుకున్నారు. గునుగు, తంగెడు, బంతి, చామంతి తదితరపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన వీధుల్లోని చౌరస్తాల వద్ద పెట్టి లయబద్ధంగా చప్పట్లు చరుస్తూ గౌరి దేవిని కోలుస్తూ పాటలు పాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి పెద్దఎత్తున్న గ్రామాల్లోని చెరువులకు తరలివెళ్లారు. చెరువుల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేయడానికి పెద్దఎత్తున్న మహిళలు, చిన్నారులు,పెద్దలు తరలిరావడంతో జనంతో కిటకిటలాడాయి. తమవెంట తెచ్చుకున్న పిండివంటలను ఒకరికిఒకరు పంచుకుంటూ ఆరగించారు.

**సిద్దిపేటలో...**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలను చివరిరోజు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడలీల వద్ద పెట్టి బతుకమ్మ పాటలు పాడి అడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి కోమటి చెరువుకు తరలివెళ్ళారు. బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి మహిళ లతో పాటు చిన్నా పెద్దా అంతా తరలిరావడంతో కోమటి చెరువు ప్రాంతం జనంతో నిండిపోయింది. ఎటు చూసినా జనం కనిపించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం తమ వెంట తెచ్చుకున్న పిండి వంటలను ఒకరికి ఒకరు పంచుకున్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే సమయంలో అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ముందు జాగ్రత్తగా గజఈత గాళ్ళను ఏర్పాటు చేశారు. తాగునీటి సౌకర్యం, విద్యుత్ నిలిచి పోతే ఇబ్బందులు ఎదురవకుండా జనరేటర్ ఏర్పాటు చేశారు.



బతుకమ్మ అడుతున్నన దృశ్యం

**సంబరాల్లో అడి పాడిన మంత్రి సతీమణి**

జిల్లా కేంద్రంలోని మంత్రి హరీష్‌రావు క్యాంపు కార్యాలయంలో ఆయన సతీమణి శ్రీనిత, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కొండం కవిత సంపత్‌రెడ్డితో కలిసి సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొని అడిపాడారు. అనంతరం బతుకమ్మను కోమటి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేటలో బతుకమ్మ సంబరాలు చాలా బాగా జరుగుతాయని శ్రీనిత అన్నారు. ఇతర రాష్ట్రాలలో మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడతాయన్నారు. మన భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సాంప్రదాయం తెలిపే గొప్పపండుగ బతుకమ్మపండగ అన్నారు. సిద్దిపేట కోమటిచెరువు పై ప్రజలతో కల్సి ఆడాలిని ప్రతి ఏటా సిద్దిపేటలో బతుకమ్మవేడుకల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు.

**స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు**

కోమటిచెరువు వద్ద మంత్రి తన్నీరు హరీష్‌రావు, కౌన్సిలర్లు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ప్రజలకు స్వాగతం పలికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

**పకడ్బందీగా ట్రాఫిక్ ఏర్పాట్లు**

కోమటి చెరువుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంధీ చర్యలు చేపట్టారు. వాహనాలు వెళ్లడానికి, బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వెళ్లడానికి, పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ ట్రాఫిక్ మళ్లింపజేయ దంతోపాటు పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. కోమటి చెరువు వెళ్లే వాహనాలను మెదక్ రూట్లో వెళ్లేలా దారి మళ్లించారు. ట్రాఫిక్ పోలీసుల ముందు జాగ్రత్త చర్యలతో ప్రజలకు అంతరాయం కలగలేదు. చెరువు వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఏసీపీ చల్లా దేవరెడ్డి పర్యవేక్షణలో సిఐలు రవికుమార్, బిక్షపతి, జానకీరామ్‌రెడ్డి తదితరులు దగ్గరుండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు.



కొడపాకలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి

**పాపన్నపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని కొడపాక గ్రామంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పుల్లన్నగారి ప్రశాంత్‌రెడ్డి, సర్పంచ్ సంగప్ప, ఎంపిటిసి సభ్యులు రాములు, ఏడుపాయల ఆలయ కమిటి డైరెక్టర్ భద్రప్ప, హనుమంతు, జంగం వీరేశం, దత్తు, ఆగమయ్య పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఎమ్మెల్యే సతీమణి పూజలు

**పెద్దశంకరంపేట, అక్టోబర్3 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేట పట్టణంలో తిర్మలాపురంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సతీమణి జయశ్రీరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు, మండల ఆర్య వైశ్య సంఘం యూత్ అధ్యక్షులు కందుకూరి రవీందర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాగం సిద్ధు, శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, బొడ్ల ప్రకాశం తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి ఒడి బియ్యం సమర్పణ

**వెల్దుర్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాతకు సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని దేవతలకు ఒడి బియ్యం సమర్పించారు. గత ఆరు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు సోమవారం గ్రామాలలోని దేవతలకు ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## మండలంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటతోపాటు కొత్తపల్లి, యూసుఫ్‌పేట, లింగయిపల్లి, చీకోడ్, మల్లంపేట తదితర గ్రామాల్లో బతుకమ్మ ఆటలు ఆడుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్దకకు అందంగా పేర్చిన బతుకమ్మలతో చేరుకుని సామూహికంగా పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గ్రామాల్లోని చెరువులు, కుంటల వద్దకు చేరుకుని మరో మారు పాటలు పాడుతూ బతుకమ్మలను నిమర్జనం చేసుకున్నారు. మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన ఆడపడుచు టిపిఎస్సీ సభ్యురాలు సుమిత్ర ఆనంద్‌రావు పాల్గొనగా గ్రామ మహిళలు రజిత, మీన, ఇందిర, సిద్దులు శాలువాలతో సత్కరించారు. బతుకమ్మ పండగను పురష్కరించుకుని జీవనోపాధికి వలస వెళ్లిన వారు గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

**రాయపోల్ మండలంలో...**



కొత్తపల్లిలో మహిళలలతో కలిసి బతుకమ్మ అడుతున్న ఎంపీపీ అనిత

**రాయపోల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎంపీపీ కల్లూరి అనిత మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పూలను, ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణకు మాత్రమే ఉందన్నారు. మహిళ సాధికారికతే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మండలంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆడపడుచులు తమకే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోన్నారు.ఈ సందర్భంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో తరలివెళ్లారు. గ్రామాలలోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటలు ఆడారు.తోమ్మిది రోజుల పాటు బతుకమ్మను పేర్చిన మహిళలు చివరి రోజు సద్దుల బతుకమ్మను జరుపుకున్నారు. ఒక్కొక్క పువ్వేసి... చందమామా.. అంటూ బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. అందంగా అలంకరించిన బతుకమ్మను పూజించిన మహిళలు చెరువుల్లో, కాలువల్లో వాటిని వదిలిపెట్టారు.కాగా గవ్వలపల్లిలో బతుకమ్మ వేడుకల్లో జడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు పాల్గోన్నారు.

## నేడు, రేపు అంగడి నిర్వహణ

### ఎంఎంసి చైర్మన్ విజితవేణుగోపాల్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పశువుల అంగడిలో దసరా పండుగ సందర్భంగా మేకలు, గొర్రెల అమ్మకాలు ఎక్కువ ఉండే అవకాశం ఉన్నందున్న రెండు రోజుల పాటు పశువుల అంగడి నిర్వహించడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం అమె విలేకరులతో మాట్లాడారు. ఈనెల 4న, 5న దసరా రోజు అంగడి నిర్వహించడం జరుగుతుందన్నారు. పశువుల కొనుగోలు, అమ్మకం దారులు రెండు రోజుల పాటు నిర్వహించే అంగడిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఎస్ఐ హరీష్

**మర్కుక్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోగల రంగనాయకస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాతను సోమవారం ఎస్ఐ హరీష్ దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ ఎస్ఐ హరీష్‌ను శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. అనంతరం ఎస్ఐ హరీష్ మాట్లాడుతూ మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు. శాంతిభద్రతల్లో భాగంగా మండల ప్రజలకు నావంతు సహకరిస్తానని ఆయన వివరించారు. అలాగే బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు అన్నారం బాపురెడ్డి, సుధాకర్‌రెడ్డి, భాస్కర్, సాయికుమార్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, చింటు, దుర్గామాత భక్తబృందం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యం

**నిజాంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** యువకుడు అదృశ్యమైన సంఘటన నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చల్మెడ గ్రామానికి చెందిన ఆకుల ప్రశాంత్ తండ్రి రమేష్ 21 సంవత్సరాలు. ఈనెల ఒకటవ తేదీన ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు. యువకుని చెల్లెలు అఖిల ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బొడ్మట్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న దృశ్యం



నిజాంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మెదక్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పెద్దశంకరంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొల్చారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రామాయంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

**టేక్మాల్, అక్టొబరు 3, ప్రభాతవార్త:** బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ టేక్మాల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుకున్నారు. ఈ సందర్భంగా అడపడుచులు బతుకమ్మలకు రంగు రంగు పూలతో అందంగా పేర్చి నూతన వస్త్రాలు ధరించి పంచాయతీలో, బహిరంగా ప్రదేశాల్లో ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ ఆటలాడారు. అనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి..చల్లంగా దీవించి పొయిరా బతుకమ్మ అంటూ వేడుకున్నారు. చెరువుల వద్ద వీధి దీపాలను, పరిశుభ్రత కార్యక్రమాలను లాంటి సౌకర్యాలను గ్రామాల పాలక ప్రతినిధులు ఏర్పాట్లను చేశారు.

**నిజాంపేట మండలంలో...**

**నిజాంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు మహిళలు ఘనంగా నిర్వహించారు. గత రెండు మూడు రోజుల నుండి తంగేడు, గునుగుపువ్వు లాంటి పూలను సేకరించి బతుకమ్మలను తీర్చిదిద్దారు. మహిళలందరూ బతుకమ్మను స్థానిక హనుమాన్ ఆలయ ఆవరణలో ఉంచి తమ ఆటపాటలతో బతుకమ్మను పూజించి మళ్లీ వచ్చేడు మళ్లీ రా తల్లి అని బతుకమ్మను సాగనంపారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని అన్ని వీధులలో మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఎక్కడైనా దేవుడిని పూలతో పూజిస్తారు. కానీ తెలంగాణలో మాత్రమే పూలను దేవుడు రూపంలో కొలిచి పండుగ చేస్తారు. ఇలాంటి ఒక గొప్ప సంస్కృతి ఒక తెలంగాణ మహిళలకే దక్కుతుంది. పట్టణంలోని మహిళలంతా గత రెండు మూడు రోజులనుండే గునుగు, తంగేడు లాంటి పూలను సేకరించి బతుకమ్మలను ఎంతో ముచ్చటగా పేర్చి, ఒకచోట చేర్చి ఎంతో సంతోషంగా ఆటలు ఆడుతూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం పట్టణంలోని పలు చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**మెదక్ మండల పరిధిలో...**

**మెదక్ రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. అడవిలో లభించే తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ఇంటికి వచ్చిన ఆడబిడ్డలతో గ్రామ గ్రామాన బతుకమ్మ పండుగ వాతావరణం వెల్లివిరిసింది. రకరకాల పిండి వంటలతో, మేళ తాళాలతో సద్దుల బతుకమ్మను డీజేపాటలతో మహళలు, యువతులు, చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంగా సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామాల సమీపంలోని చెరువుల్లో బతుకమ్మలను నిమర్జనం చేశారు. చెరువులు నిండుగా ఉండటంతో ఆయా గ్రామాల సర్పంచులు చెరువుల వద్ద విద్యుత్ సౌకర్యంతో పాటు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పెద్దశంకరంపేట మండలంలో...**

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మండలంలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజులుగా బతుకమ్మను పేర్చిన మహిళలు చివరి రోజున సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో సొంతూళ్లకు చేరుకున్న ప్రజలు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కూడా బతుకమ్మ పండుగ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఒక చోట చేర్చి బతుకమ్మ పాటలతో ఆడపడుచులు ఆడిపాడారు. అందంగా అలంకరించిన బతుకమ్మలను పూజించిన మహిళలు చెరువుల్లో, కాలువల్లో వాటిని వదిలి పెట్టారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తంగేడు, గునుగ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ప్రధాన వీధుల వద్ద, వాకిళ్లలో ఉంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని హనుమాన్ చౌరస్తా, విఠలేశ్వర ఆలయం, బేస్త వాడ, స్కూల్ గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో బతుకమ్మలను ఉంచి మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు చెరువుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో సంబరాలు మిన్నంటాయి.

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిదిరోజులుగా బతుకమ్మను పేర్చిన మహిళలు చివరి రోజున సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో సొంతూళ్లకు చేరుకున్న ప్రజలు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రమైన కొల్చారంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కూడా బతుకమ్మ పండుగ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఒక చోట చేర్చి బతుకమ్మ పాటలతో ఆడపడుచులు ఆడిపాడారు. అందంగా అలంకరించిన బతుకమ్మలను పూజించిన మహిళలు చెరువుల్లో వాటిని వదిలి పెట్టారు. ఆయా కార్యక్రమాలో జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఆయా గ్రామాల సర్పంచులు ఉమా రాజాగౌడ్, మంజూల సత్యనారాయణగౌడ్, బండి సుజాత రమేస్, సంతోష ఎల్లేశం, మానసశ్రీనివాస్‌రెడ్డి, ఇందిరాప్రియ దర్శిని సందీప్, రాంరెడ్డి, గోదావరి, వీరారెడ్డి, మాధవి శ్రీశైలం, రమేష్, మన్నె శ్రీనివాస్, సువర్ణ రమేష్, కర్రె లచ్చయ్య, ఎంపీటీసీలు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

**పైతర గ్రామంలో...**

**కొల్చారం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** కొల్చారం మండలం పైతర గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. టీపీసీసీ డెలిగేట్ సోమన్నగారి లక్ష్మి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గంలో 9 రోజుల పాటు 9 అడుగుల బతుకమ్మను రథంలో ఊరేగింపు నిర్వహించారు.

అనంతరం పైతర గ్రామ కూడలిలో మహిళలు పెద్దఎత్తున బతుకమ్మ ఆటను ఆడారు. ఈ సందర్భంగా సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశం రవీందర్ రెడ్డితోపాటు కుమార్తె రచనరెడ్డిలను సన్మానించారు. అనంతరం గ్రామ పొలిమేరలోని చెరువులో 9 అడుగుల బతుకమ్మను నిమర్జనం చేశారు. అలాగే మండల వ్యాప్తంగా మహిళలు సద్దుల బతుకమ్మలను తీరొక్క పూలతో అందంగా పేర్చి కూడళ్లలో ఉంచి బతుకమ్మ ఆడిపడారు. అనంతరం ఆయా గ్రామాల శివారులోని చెరువుల్లో నిమర్జనం చేశారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సిద్దిపేట అర్బన్/చిన్నకోడూరు/కొమురవెల్లి/నంగునూర్/మిరుదొడ్డి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** సిద్దిపేటరూరల్, సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో చెరువుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

**తొగుటలో...**

తొగుట మండలం కాన్గల్, తొగుట, బంజేరుపల్లి తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు. అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట పెట్టి బతుకమ్మ ఆడి గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం గౌరీ పూజ నిర్వహించి, సద్దులను ఆరగించారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఘనంగా సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక్కచోట చేర్చి మహిళలు బతుకమ్మ ఆడారు. తొమ్మిది రోజుల్లో గోనెపల్లి, రాముని పట్ల, ఇబ్రహీంనగర్, మేడిపల్లి, అనంతసాగర్, రామంచ,చంద్లాపూర్, మైలారం, చెలుకల పల్లి, గంగాపూర్, విఠలాపూర్ తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వైభవంగా జరుపుకున్నారు. కాగా మండల పరిధిలోని చంద్లాపూర్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబ రాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ పాల్గొ న్నారు. స్వగ్రామంలో మహిళలతో కలిసి బతుకమ్మ అడి పాడారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలది అని అమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర కళ రవిగౌడ్, ఎంపిటిసి దుర్గారెడ్డి, టిఆర్ఎస్‌వి నాయకులు బిక్షపతి, చంద్రమౌళిగౌడ్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**నంగునూరులో...**

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. వివిధరకాల పూలు కోసుకొచ్చి అందంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజించి బతుకమ్మ ఆడారు. ఆయా గ్రామాల్లోని చెరువు ల్లో నిమజ్జనం చేశారు.ముండ్రాయి, నర్మెట్ట, నంగునూరు, అక్కన్నపల్లి, పాలమాకుల, రాజగోపాల్‌పేట, నాగరాజు పల్లి, తిమ్మాయిపల్లి తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

**కొమురవెల్లిలో...**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను సోమవారం మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరవమ్మను పూజించి ప్రధాన వీధుల్లో పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.అనంతరం గ్రామ శివారుల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని కొమురవెల్లి, తపాసుపల్లి, గౌరవారం, ఐనాపూర్, రాసులాబాద్, లెనిన్‌నగర్, ఐనాపూర్, గుర వన్నపేట, కిష్టంపేట తదితర గ్రామాల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కాగా మల్లన్న అలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ స్థలంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలతో సంబరాలు జరుపుకున్నారు.

**బెజ్జంకిలో...**

మండలంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామా ల్లో మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందం గా అలంకరించి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

**మిరుదొడ్డిలో...**

మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో అందంగా పెద్ద బతుకమ్మ పేర్చి అయా గ్రామాల్లో చావిడిలవద్ద వీధులలో బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అయా గ్రామాల్లోని చెరువులో పోయిరా బతుకమ్మ అంటూ చల్లంగా అశీర్వదించు అంటూ మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అయా గ్రామాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద పిల్లలు, పెద్దలు, మహిళలు సందడి కోలాహలం నెలకొంది. అయా గ్రామ పంచాయతీల పాలకవర్గాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువుల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):** మండలకేంద్రంతోపాటు చాట్లపల్లి, మునిగడప, వట్టిపల్లి, బస్వాపూర్, ఇటిక్యాల తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నమైన బతుకమ్మ వేడుకలను గ్రామాల్లో కులమత బేధాలు లేకుండా ఆడపడుచులు బతుకమ్మ పాటలు పాడుతూ సంబ రాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని ఊర చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అదేవిధంగా చాట్లపల్లిలో స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ ఏర్పాటు చేయించిన పెద్ద బతుకమ్మ ఆకర్షణీయంగా అందరిని ఆకట్టుకుంది. కాగా మండలకేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో జరిగిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామాల్లోని చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో...**

**గజ్వేల్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తోపాటు గజ్వేల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ప్రకృతి లో లభించే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పట్టణ, గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలోకి చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేయగా మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్, రాజిరెడ్డిపల్లి, క్యాసా రం, సంగాపూర్, సంగుపల్లి గ్రామాల్లో సైతం బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు, అధికారులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

**ఖరీదైన బతుకమ్మ...**

ప్రతి ఏటా బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో సంబురంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ ఏడు బతుకమ్మ ఎంతో ఖరీదైన బతుకమ్మగా మారింది. ఒకప్పుడు గ్రామాల్లో ఏ పొలంకు వెళ్లినా బతుకమ్మకు కావాల్సిన పూలు కనిపించేవి. ప్రస్తుతం సుదూర ప్రాంతాలకు వెళ్ళినా పూలు దొరికే పరిస్థితి లేకుండాపోయింది. పట్టణాల్లో పూలు కొనుగోలుచేసి బతుకమ్మలు పేర్చేవారు కానీ ఇప్పుడు గ్రామాల్లోని ప్రజలు సైతం పూలు కొనుగోలు చేసుకొని బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. బతుకమ్మకు కావాల్సిన ఏ పూలైనా మార్కెట్‌లో సుమారు కిలో రూ.100 నుండి రూ.150 వరకు ఎన్నడూ లేని విధంగా డిమాండ్ పెరిగింది. ఏదిఏమైనా ఈ సంవత్సరం గునుగు లభించకపోవడంతో ఎక్కువ మొత్తంలో ఖర్చుపెట్టి బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, అక్టోబర్ 3 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు తీరొక్క పూలను తీసుకువచ్చి అందంగా పేర్చారు. ఏ గ్రామంలో చూసినా బతుకమ్మ ఆట పాటలతో మారుమ్రోగాయి. మహిళలు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మ ఆటలు ఆడడం జరిగింది. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. చెరువుల వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



చాట్లపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గజ్వేల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొమురవెల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చంద్లాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ



పాలమాకులలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



న్యాల్‌కల్‌లో పెన్షన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## పెన్షన్ పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పెన్షన్ లబ్ధిదారులకు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణి చేశారు. న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్గి, రేజింతల్, రాజోలా, వడ్డి, మిర్జాపూర్(బి), రత్నాపూర్, రాంతీర్థం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆసరా గుర్తింపు కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు మారుతి యాదవ్, కుత్బోద్దీన్, రవి, మల్లికార్జున్, ఇంచార్జి ఎంపిడిఓ సుమతి, అధికారులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి దేవాలయ భూమిని కాపాడాలి



దేవాలయ ఈవోకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశం

**సంగారెడ్డి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** అమీన్‌పూర్ మున్సిపాలిటీ బీరంగూడలోని భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయ భూమి సర్వే నంబర్ 686 కబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, అమీన్‌పూర్ 15వ వార్డు కౌన్సిలర్ కాట సుధాశ్రీనివాస్‌గౌడ్ సోమవారం భ్రమరాంబ మల్లికార్జున దేవాలయ ఈవోకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎండోమెంట్ భూమిని టిఆర్ఎస్ నాయకుల సహాయంతో కబ్జాలు చేస్తున్నారని, తక్షణమే ఎండోమెంట్ భూముల చుట్టు కాంపౌండ్ వాల్ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ మున్న, నాయకులు శశిధర్‌రెడ్డి, సుధాకర్, సత్యనారాయణ, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కుర్మలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న గొల్ల కుర్మల దృశ్యం

**నాగల్‌గిద్ద, అక్టోబరు 3, ప్రభాతవార్త:** గొల్ల కుర్మలను ఎస్టీ జాబితాలో చేర్చాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్‌శెట్టి డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందచేశారు. సోమవారం నాగల్‌గిద్దలో గొర్రెల మేకలపెంపకం దారుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మల్‌శెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో 50లక్షల మంది గొల్లకుర్మలు ఉన్నారని గుర్తు చేశారు. భారత దేశంలోని 16 రాష్ట్రాల్లో జీవనం సాగిస్తున్న గొల్లకుర్మలను ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లతో లబ్ధిపొందుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్టీ జాబితాలో చేర్చేలన్నారు.

**గొర్రెల మేకల పెంపకందార్ల సంక్షేమ సంఘం కార్యవర్గం...**

గొర్రెల మేకల పెంపకందార్ల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా పెద్దితోటి బాబు, గౌరవ అధ్యక్షులుగా పీరప్ప, ఉపాధ్యక్షులుగా నరసింహులులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్ యాదవన, నియోజకవర్గ అధ్యక్షులు ఓం ప్రకాష్, యువజన సంఘం అధ్యక్షులు తొంట విశ్వనాథ్, మాజీ ఎంపిటిసి సభ్యులు నర్సింలు, సర్పంచ్ జగదీశ్, నాయకులు రాజు కృష్ణ, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌ను విడుదల చేయాలి



చాల్కిలో నిరసన వ్యక్తం చేస్తున్న భజరంగ్ దళ్ నాయకులు

**న్యాల్‌కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** బిజెపి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను భేషరతుగా విడుదల చేయాలని భజరంగ్‌ధళ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చాల్కి చౌరస్తాలో భజరంగ్ దళ్ నాయకులు ప్లకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు అశోక్, దత్తు, రాము శ్రీకాంత్, నర్సింలు, నరేష్, సంతోష్, శంకర్, రఘు, సురేష్, దిలీప్, సిహెచ్ శ్రీకాంత్‌లు మాట్లాడుతూ రాజాసింగ్‌పై టిఆర్ఎస్ హుకుం మేరకు పెట్టిన పిడి కేసును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రాజాసింగ్‌ను వెంటనే విడుదల చేయకుంటే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.

## నేటి నుంచి ఉర్సు షరీఫ్ ఉత్సవాలు

**మనూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని రాయిపల్లిలో ఈ నెల 4వ తారీఖు నుంచి 6వ తేదీ వరకు 23వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి సూఫిషా మహమ్మద్ అక్రమ్ అలీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తేదీన గుస్లే షరీఫ్, గంధం, ఖవాలి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 5వ తేదీన రాయిపల్లి, ఎల్గోయి, ముదిమాణిక్యం, టేక్మాల్, పెద్దరెడ్డిపేట, తాడ్మనూర్, కంబాలపల్లి, బాదల్‌గావ్, ధన్వార్, అన్నసాగర్ గ్రామాల నుంచి దర్గా వరకు గంధం ఊరేగింపులు ఉంటాయన్నారు. 6వ తేదీన ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని హల్వా, బదావ, జారత్ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేస్తామన్నారు. జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవాలని ఆయన వినతి చేశారు.



ఉత్సవాలకు ముస్తాబైన రాయిపల్లి దర్గా



బొప్పన్‌పల్లిలో బతుకమ్మ ఆటలు ఆడుతున్న మహిళలు, చిన్నారులు



న్యాల్‌కల్‌లో బతుకమ్మ ఆటలు ఆడుతున్న మహిళలు, చిన్నారులు



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నివాసంలో బతుకమ్మలను పేర్చుకుంటున్న దృశ్యం



మునిపల్లిలో ఆటపాటాలతో బతుకమ్మ ఆడుడుతున్న మహిళలు



దామరగిద్దలో సద్దుల బతుకమ్మ ఆటలు ఆడుతున్న మహిళలు, చిన్నారులు



అల్లాదుర్గంలో బతుకమ్మ ఆటలు ఆడుతున్న మహిళలు

# ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఝరాసం గం మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బొప్పన్‌పల్లి గ్రామంలో ఎంపిటిసి సభ్యులు విజేందర్‌రెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి నావాజ్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామానికి చెందిన మహిళలు పేర్చుకున్న బతుకమ్మలతో గ్రామంలోని ప్రధాన కూడలికి చేరుకుని సామూహికంగా బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ ప్రదక్షిణలు చేశారు.

**ఉమ్మడి పుల్కల్ మండలంలో...**

**పుల్కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామా ల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తీరుతీరు పువ్వులతో బతుకమ్మను పేర్చుకుని ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. చౌటకూరుతో పాటు మండలంలోని బొమ్మరెడ్డి గూడెం, లక్ష్మీసా గర్, సుల్తాన్పూర్, శివంపేట, వెండికోల్, చిక్రియాల్ తదితర గ్రామాల్లో మహిళలు, యువతులు పట్టు వస్త్రాలను ధరించి బతుకమ్మల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఆటా పాటల అనంతరం అందంగా పేర్చిన బతుకమ్మను గ్రామాల శివారులోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమర్జనం చేశారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం మహిళలకు బతుకమ్మ సంబరాలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తీరు తీరు పువ్వు లతో, రంగులు అద్దుకుని అందగా పేర్చుకున్న బతు కమ్మలను ఇండ్ల ముందు ఆడుకుంటూ గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్దకు చేరుకుని సామూహికంగా పాటలుపాడుతూ, కోలాటలు ఆడుతూ బతుకమ్మల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. మహిళలు, యువతులు పట్టువస్త్రాలను ధరించి బతుకమ్మ ఆటలు ఆడుకోవ డంతో గ్రామాల్లో శోభా వాతావరణం నెలకొంది. న్యాల్‌కల్‌తో పాటు మండలం లోని చినిగేపల్లి, హద్నూర్, గొంగ్వార్, మెటల్‌కుంట, అత్నూర్, డప్పూర్ గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

**ఎమ్మెల్యే నివాసంలో...**

**పటాన్‌చెరువు, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

సద్దుల బతుకమ్మ సంబరాలను పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నివాసంలో సోమ వారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే సతీ మణి గూడెం యాదమ్ ఆధ్వర్యంలో మహిళలు తీరుతీరు 9రకాల పువ్వులతో రంగులు అద్దుతూ బతు కమ్మను అందంగాపేర్చుకుని ఇంటి ఆవరణలో పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ ప్రదక్షిణలు వేశారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఘనపూర్, కంగ్టి, బోర్గి, దామరగిద్ద, ముర్కంజాల్ తదితరగ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబురాలను మహిళలు భారీగా జరుపుకున్నారు. మండలంలోని మహిళలు కొత్త వస్త్రాలు ధరించి అందంగా ముస్తాబై తీరొక్క రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి ఒక్కచోట చేర్చి గ్రామంలోని మహిళలందరూ కలిసి వారి వారి వాడాలలో, గ్రామాలలో సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంద్రాయాలకు ప్రతీకగా పూలను దేవతలుగా కొలిచే సంప్రదాయం గల రాష్ట్రం కేవలం మన తెలంగాణ రాష్ట్రంలో ఉండడం చాల సంతోషదాయకమని మహిళలు పేర్కొన్నారు. మహిళలతో కలిసి బోర్గి సర్పంచ్ జయశ్రీగజనంద్ బతుకమ్మ ఆటను ఆడారు. బతుకమ్మలు ఆడిన తరువాత బతుకమ్మలను సమీపంలోగల చెరువులలో, కుంటలలో, బావులలో గంగమ్మ ఒడిలోకి చేర్చారు. సద్దుల బతుకమ్మ పండుగను మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు ఘనంగా నిర్వహించారుకున్నారు.

**అల్లాదుర్గం మండలంలో...**

**అల్లాదుర్గం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

అల్లాదుర్గంతోపాటు గడిపెద్దపూర్, ముస్లాపూర్, చిల్వేర్, బయిరన్‌దిబ్బా, చెవేళ్ల, కాయిదంపల్లి, అప్పాజిపల్లి గ్రామాలలో బతుకమ్మ సంబురాలు కుటుంబ సభ్యులతో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంప్రదాయంగా వస్తున్న బతుకమ్మలను తీరొక్క రంగురంగుల పూలతో అందంగా అలకరించి బతుకమ్మలను పేర్చి మహిళలు ఆడుతూ, పాటలు పాడారు. ఈ బతుకమ్మ ప్రతి వాడ వాడలలో, ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబు రాలు మండలంలో అంబరాన్నంటాయి. బతుకమ్మ ఆటలు పాటలు పూర్తిఅయిన అనంతరం నేరుగా తమ గ్రామానికి సమీపంలోని చెరువులలో, కుంటలలో, బావుల్లో బతుకమ్మలను వదలి గంగమ్మతల్లి ఒడిలోకి చేర్చారు. ఈ బతుకమ్మ సంబురాలను తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు తరలివచ్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## మండలంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగురంగు పూలతో అందంగా తయారు చేసుకున్న బతుకమ్మలను గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల, దేవాలయాల వద్దకు చేరుకుని సామూహికంగా పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మండల పరిధిలోని ఎనకుపల్లి గ్రామంలో జరుపుకున్న బతుకమ్మ సంబరాల్లో ఎంపిపి అధ్యక్షురాలు మోతిబాయి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్‌లు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

**నాగల్‌గిద్ద, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని పూసలపాడు శివారులో సోమవారం అటుగా వెళుతున్న వాహనాలను ఎస్ఐ విజయ్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల చోదకులకు ఎస్ఐ పలు విషయాల్లో అవగాహన కల్పించారు. రోడ్డు పైకి వాహనంతో వస్తే విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన ప్రతాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. హెల్మెట్, పత్రాలు లేకుండా వాహన చోదకులు రోడ్డు పైకి వస్తే జరిమానా విదిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రాందాస్, మదన్, రవీందర్ ఉన్నారు.

## మహిళను కించపరుస్తూ వాట్సాప్ మెసేజ్

### స్పందించిన వార్డు సభ్యులు నినా గోస్వామి పోలీస్ ఫిర్యాదు

**సంగారెడ్డి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రకృతినివాస్‌లో ఓ వ్యక్తి మహిళలను కించపరుస్తూ వాట్సాప్ మెసేజ్ చేశాడని ఆ కాలనీ మహిళా వార్డు సభ్యురాలు నినా గోస్వామి గుమ్మడిదల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వాట్సాప్ మెసేజ్ చేసిన వ్యక్తి వివరణ కోరగా ఆ మహిళ గతంలో ఉమ్మడి జిల్లాల మండలం ఉన్నప్పుడు కేసులు నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. అందకే ఎయిర్ ఫోర్స్ అకాడమీ నుండి బయటికి తొలగించారని తెలిపారు. ఇట్టి విషయమై ఎస్ఐ విజయకృష్ణ మహిళను కించపరిచే విధంగా వాళ్ల మనోభావాలు దెబ్బతినే విధంగా వాట్సప్ మెసేజ్ చేయడంతో తనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డుపైపైఉన్న ప్రమాదకర గుంతను పూడ్చండి సారూ..

**టేక్మాల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రోడ్డుపై ప్రమాదకర గుంత ఏర్పడి ప్రమాదాలు జరుగుతాయని చింత వైయిస్తున్న.. ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా సారూ.. అంటూ నిలదీస్తున్నారు వాహనచోదకులు. టేక్మాల్ మండల పరిధిలోని తంప్లూర్ మీదుగా బురుగుపల్లి వెళ్లే రహదారిలో వంతెన వద్ద పెద్ద గుంత ఏర్పడి వాహనా చోదకులను తీవ్ర ఇబ్బందులకు గురవౌతున్నారు. ఈవిషయమై పలుమార్లు గ్రామ పంచాయితీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబందీత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే ఆగుంతలో మట్టి పోయాలని అనంతరం మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంత



వీఆర్ఏలకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## వీఆర్ఏలకు ఆర్థిక సాయం

**సంగారెడ్డి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలంలోని ఉన్న వీఆర్ఏలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఒక్కొక్కరికి 10 వేల చొప్పున 31 మందికి ఆర్థిక సాయం చెక్కులను మండల ప్రజా ప్రతినిధులతో కలిసి తాహసిల్దార్ సుజాతకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు నెలల నుండి సమ్మెలో ఉన్న వీఆర్ఏలకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని దసరా పండుగ కానుకగా ప్రతి ఒక్కరికి పదివేల చొప్పన అందజేశారు. ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న వీఆర్ఏలను అన్నివిధాల ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ చిన్న పాపని కుమార్ గౌడ్, నాయకులు సద్ది విజయభాస్కర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్, గుమ్మడిదల గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి ఆంజనేయులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## వలస కూలీలకు నిత్యావసర సరుకులు

**న్యాల్‌కల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** వలస కూలీలకు స్వామి వివేకా నంద సేవా సమితి ఆధ్వర్యంలో దసరా పండగను పురస్కరించుకుని నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు సమితి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్ తెలిపారు. మండలంలోని వడ్డి గ్రామంలో సోమవారం కూలీ కుటుంబానికి సమితి తరఫున సహకారం అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, నాయకులు నాగేశ్, మహేశ్, సంజుకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**జహీరాబాద్, అర్టోబరు 3, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ పరిధిలోని జహీరాబాద్, న్యాల్‌కల్, కోహీర్, ఝరాసంగం, రాయికోడ్, మొగుడంపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ పట్టణంలోని వసంత్ విహార్ కాలనీలో జరిగిన వేడుకల్లో మహిళలు పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చుకుని ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల లెక్చరర్ శకుంతల, కాలనీ మహిళలు భోభమ్మ, ప్రమీల, స్వాతి, సావిత్రి, పుణ్యమ్మ, సంగీత తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్‌లో బతుకమ్మ సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

## దుర్గాదేవిగా భక్తులకు దర్శనం

**సంగారెడ్డి, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వర ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజైన సోమవారం ఎరుపు రంగు పట్టు వస్త్రాలతో దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి మండల టిఆర్ఎస్ నాయకులు, ఎంపిటిసి సభ్యులు విజేందర్‌రెడ్డి, ఝరాసంగం ఎంపిటిసి సభ్యులు రజిని ప్రియ సంతోష్‌పాటిల్‌లు తమ కుటుంబ సభ్యులతో చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## దుర్గాదేవిగా నల్లపోచమ్మ తల్లి దర్శనం

**మనూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలోని నల్లపోచమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజైన సోమవారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తుల ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్ధు స్వామి, నాగయ్యస్వామిలు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో గ్రామస్థులు శేఖర్, రమేష్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

## కొలిచిన వారికి కొండంత దేవత దుర్గామాత : కౌన్సిలర్

**సదాశివపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** కొలిచిన వారికి కొండంత దేవత దుర్గామాత అమ్మవారని శ్రీజైభవానీ యూత్ గౌరవ అధ్యక్షులు, కౌన్సిలర్ ఆకుల శివకుమార్ అన్నారు. సోమవారం జై భవనీ యూత్ ఆధ్వర్యంలో పూజారి సర్వోత్తమశర్మ సారథ్యంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు దుర్గామాత అలంకరణలో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకేతకీ సంగమేశ్వర ఆటో ఫైనాన్స్ మాడిశెట్టి ప్రకాశం చంద్రయ్య సౌజన్యంతో అన్నప్రసాద వితరణ చేశారు. కాగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాడిశెట్టి ప్రకాశం, చంద్రయ్యలకు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ పురపాలక సంఘం వైస్ చైర్మన్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, జై భవనీ యూత్ అధ్యక్షులు శంకర్‌గౌడ్, రాచన్నస్వామి, అశోక్‌చారి, అనిల్‌గౌడ్, కిరణ్, సంగమేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, మల్లేశం, శివకుమార్, సుధాకర్, నాగు, బాబు, అభిలాష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్గోయిలో ఆసరా పెన్షన్ డబ్బుల పంపిణీ

**మనూర్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామంలో సోమవారం పోస్టాఫీసు అధికారులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో 41 మంది లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు విశ్వనాథ్‌రావు, తులసీరాం, గోవింద్‌రావు, జంషీద్‌మియా, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కుర్మ సంఘం మండల అధ్యక్షుడిగా గోపాల్

**నారాయణఖేడ్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** కుర్మ సంఘం మండల అధ్యక్షుడిగా ర్యాకల్ గ్రామానికి చెందిన గోపాల్, ఉపాధ్యక్షులుగా గంగాపూర్ గ్రామానికి చెందిన దత్తు ,కార్యవర్గ సభ్యులుగా కృష్ణ జగన్నాత్‌పూర్‌లను నియమించినట్లు నారాయణఖేడ్ నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు జీ.ఎస్. ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం అధ్యక్షులుగా గోపాల్, దత్తులు మాట్లాడుతూ కుర్మ సంఘ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గొల్లకుర్మలు వ్యాపారాల్లోను, రాజకీయాల్లో ముందుకు వెళ్లి అభివృద్ధి చెందాలన్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల పదవులు ఇవ్వడంతో తమపై మరింత భారం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 180 మంది విఆర్ఏలకు రూ. 18 లక్షల ఆర్థిక సహాయం

**పటాన్‌చెరువు, అక్టోబరు 3, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న విఆర్ఏలకు టిఆర్ఎస్ నేత గూడెం మధుసూదన్‌రెడ్డి ఆర్థిక సహాయం అందచేశారు. నియోజకవర్గంలోని 180 విఆర్ఏలకు రూ. 10 వేల చొప్పున రూ.18 లక్షల నగదును అందచేశారు. సోమవారం పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విఆర్ఏలకు నగదును అందచేశారు. కార్యక్రమంలో మాజీ టిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, గూడెం విక్రమ్‌రెడ్డి, విఆర్ఏలు పాల్గొన్నారు.



విఆర్ఏలకు ఆర్థిక సహాయం చేస్తున్న టిఆర్ఎస్ నేత మధుసూదన్‌రెడ్డి

# కల్లుగీత కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

**నారాయణఖేడ్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

ఈనెల 10వ తేదీన సంగారెడ్డిలో జరిగే కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ద్వితీయ మహా సభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన ఐబీ గెస్ట్‌హౌజ్‌లో కల్లుగీత కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత వృత్తి రక్షణకోసం గౌడ కులస్తుల సంక్షేమం ఏర్పడిందన్నారు. నాటినుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహించి హక్కులను సాధించుకున్నటు చెప్పారు. జీఓనెం 560 ప్రకారం యాభై సంవత్సరాలు నిండిన కల్లు గీత కార్మికులకు పెన్షన్ మంజూరు, కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వంటి అనేక హక్కులను సాధించు కోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు కేటాయించిన రూ.5000 కోట్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గౌడ కల్లు గీ కార్మిక యువకులకు, ఉపాధి కల్పించే విధంగా గీతన్న బంధు పథకాన్ని అమలు చేయాలని ఈత తాటి చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగన్నగౌడ్, అంజాగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహాగౌడ్, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు భూమాగౌడ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, తెరాస తాలుకా స్థాయి బాధ్యులు తుర్కాపల్లి అంజాగౌడ్, మశ్చందర్‌గౌడ్



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్